కథా నిలయం
5234
శ్రీకాకుళం

# గిరిజా కళ్యాణం

హిమవంతునకు మేనక అనే అమ్మాయి భార్య. వీరికి సతీదేవి కూతురుగా పుట్టింది. ఆమె పేరు హైమవతి. వర్వతరాజు కూతురు గనక పార్వతి. పార్వతి మళ్ళా శివున్నే భర్తగా యెంచుకున్నది. భార్య సతీదేవి వియోగంవల్ల శివుడు తపశ్శాలి అయినాడు. మాట్లాడడు. యెక్కడికీ రాడు.

శంకర్ ఫారెస్టాఫీసరు. ఆ ఫారెస్టు పేరు బదరీ. అడవులను వృద్ధిజేయాలి. కలప కాపాడి కట్టడాలకీ, కొయ్యవస్తువులు చేసుకోటానికీ అందచేయాలి. గిరులను కాపాడాలి. గిరులను కొట్టి సౌధాల కట్టడాలకీ, రాజబాటలు వేయటానికి వినియోగిస్తే వర్షాభారం రావచ్చు. మితంగా గిరులను కొట్టనీయాలి. గిరిజనుల అభివృద్ధికి పథకం వేసి పాటుపడాలి.

శివశంకర్ ఒంటరిగానే బంగ్లాలో వుంటున్నాడు. తీరిక చిక్కితే తన హాబీస్‌మీద దృష్టి కేంద్రీకరిస్తాడు. ముఖ్యమైన హాబీ నిరక్షరాస్యతా నిర్మూలన. జ్ఞానాన్ని వ్యాప్తి చేయటం. గిరిజనోద్ధరణ. ఒక్కోసారి తీరికలేక అలిసిపోతాడు. ఆహారం గూడా సరిగ్గా అమరదు. ఒంటరితనం ఒకటి పీడిస్తుంది. కంపెనీకోసం తపిస్తున్నాడు.

"లాలా! నీకు చెప్పిన పని యేమైంది. తోడుగా వుండేందుకు యెవరినైనా పట్రిమ్మంటినే. యెవరూ అందలేదా?" చలి భరించాలని పైప్ తాగుతాడు శంకర్.

లాలా చిరునవ్వు చిందిస్తు ఒక యెనిమిదేళ్ళ పిల్లను

నడిపించుకొచ్చాడు. "తోబా! తోబా! మహారాజ్! ఇదుగో కంపెనీ కోసం తెచ్చాను" అన్నాడు వందనం చేస్తూ.

శంకర్ నించుని వున్నాడు, ఫుల్‌డ్రెస్‌లో వున్నాడు, రాగిరంగులోవున్న ఒత్తైన జుట్టు వుంగరాలు తిరిగినది, భుజాల కిందికి పడుతున్నది, యడమచేతిలో పైప్.

"లాలా! యీ బేబీ కంపెనీ యివ్వగల్దా? టీనెజర్స్ యెవరూ అందలేదా? లడ్‌కా అయితే నయం గదూ?" పిల్లవేపే చూస్తు వుండిపోయాడు శంకర్.

"బేబీ కాదు బాస్! కన్య. "అష్టవర్షా భవేత్ కన్యా" అని శాస్త్రం. కంపెనీ యివ్వటంలో ఫస్టు, వీళ్ళమ్మ దీన్ని పట్టుకోలేక నతమతమై, 'లాలా! దీన్ని యేదైనా వనిలో యిరికిద్దూ, చిచింద్రీని పట్టుకోలేక యింట్లో కట్టివేయలేక ఆయాసపడుతున్నాను' అన్నది సాబ్" పిల్లవంక చూస్తు నవ్వాడు లాలా లజ్‌వత్.

శంకర్ నవ్వాడు, "నీకు పెట్టిన ముద్దు పేరేమిటి గిరిజా!" అన్నాడు.

"అదే నా పేరు శంకర్!" అన్నది, భక్తి వెల్లడించింది.

మళ్ళా నవ్వాడు శంకరుడు, "పైకి రండిద్దరూ, లాలా యేమి తింటుందో అడుగు, టరస్ ది బాత్, నేనిప్పుడే అట్లా వెళ్ళి వస్తా, వాసుకి మంచి పాము కనబడింది, చూతురుగాని రండి' అని కబురుపెట్టాడు" అంటూనే వెళ్ళిపోయాడు శంకర్.

లాలా గిరిజ వీపుతట్టి, "లోపలకెళ్ళు, నీ సొంతిల్లు అనుకో.

పరమేశ్వరుడు చాలా దయగలవాడు, బిడ్డలంటే యెంతో ముద్దు మార్కండేయుడనే అబ్బాయిని మృత్యు ముఖం నించి తప్పించి చిరంజీవిని చేశాడు, నాకు పనున్నది, టింబర్ లారీల మీదికెత్తించాలి, తాళ్ళు బిగించాలి, పొద్దెక్కుతున్నది" అని వెళ్ళిపోయాడు.

గిరిజ తలారా స్నానం చేసింది, జింకచర్మం కట్టింది, బంగ్లా అంతా శుభ్రం చేసి అందంగా వుంచింది, పూలగుత్తులు కోసితెచ్చి వాజుల్లో వుంచింది, నిప్పుచేసి బరిణలో వేసి సాంబ్రాణి దానిమీదుంచింది, బరిణను ఒక గిన్నెలో వుంచి తీగతో వేలాడదీసింది, జింకపిల్లకు గరికలు ముందుంచింది, చేప పిల్లలున్న అద్దాల నీటితొట్టి శుభ్రంచేసి, మంచినీళ్ళు పోసి, చేపలకు ఆహారం వేసి అద్దాలు తుడిచింది, వాకిలికి తెరలు అందంగా కట్టింది, లోపలికెళ్ళి ఫలహారం చేసింది, వేడిగా గాజు గిన్నెల్లో వుంచి మూతలుంచింది, వెజిటబుల్ సాలడ్ చేసింది, కొన్ని ఫలాలను దోరగా వున్న వాటిని చిత్ర విచిత్రమైన రూపాలు వచ్చేట్టు కోసి గాజుపళ్ళేలలో వుంచి బల్లమీదుంచింది. కేరట్, ముల్లంగి, గెనుసుగడ్డ, బీట్‌రూట్, కాబేజి, కాలీఫ్లవర్, లెట్యూస్ తమలపాకులతో, శివలింగము, పానవట్టము, నంది, ద్వారపాలకులు, గుడి, పూజా, భక్తులు చేసింది. గోడవారగా బల్లమీదుంచింది, టేకు ఆకులు, రవికలాగా కట్టుకున్నది, పూసలు గుచ్చి చేతులకూ మెళ్ళోనూ ధరించింది.

శివుడు తాను వస్తున్నట్టు, శంఖం వూదుతూ, డమరుకం వాయిస్తూ హారన్ మోగిస్తూ వచ్చాడు. గిరిజ వరండాలోనే యెదురైంది. విరియబోసిన నల్లని జుట్టు వెన్ను కప్పింది. పెద్ద

కళ్ళకు కాటుక, కను బొమ్మలకి రెప్పలు తాకుతూ విచ్చిన తెల్ల కలువలల్లే వున్నాయి. ఆరోగ్యంగా బలంగా వున్నది. చురుకుగా వున్నది, చెక్కిన బొమ్మలాగా వున్నది. నుదుట యెర్రని చుక్క, శివుడు గిరిజ చెయ్యిపట్టుకని లోపలికి దారితీశాడు. ఇంటిలోపలి అలంకరణ, పరిశుభ్రత చూసి ఆశ్చర్యపోయాడు.

"పార్వతీ! బంగ్లాకు అప్పుడే యెంత శోభ వచ్చింది! ఇంట్లో ఆడపిల్ల వున్నదని ప్రతీ అలంకరణా చెపుతున్నది" అన్ని గదులూ, హాల్లూ తిరిగి డైనింగ్ టేబిల్‌మీద అమర్చి వున్నవానిని చూచి ఆనందించాడు యీశ్వరుడు. చేతులు కడుక్కుని తుడుచుకుంటూ వచ్చాడు, గిరిజకోసమని కుర్చీమీద దిండు వుంచాడు. ఇద్దరూ ఫలహారం కనిస్తున్నారు.

"అప్పుడే యివన్నీ చేయటం యెలా చాతైంది దుర్గా?"

"మా అమ్మకు ప్రతీ పనిలోనూ సాయంచేస్తాను యీశా!"

నువ్వు ఆకులూ చర్మమూ మానేసి దుస్తులు వేసుకోటం అలవాటు చేసుకోవాలి, మా భాష నేర్పుతా. గుఱ్ఱపు స్వారీ డాన్సూ నేర్పుతా నేర్చుకుంటావా?

తప్పకుండా నేర్చుకుంటా శివా, తిన్నవి బాగున్నాయా?

అమృతమల్లే వున్నాయి.

లాలా రాగానే పరమశివుడడిగాడు.

తండ్రి అనుమతి అడిగావా? యెంత యివ్వాలిట?

పార్వతి పర్వతరాజు కూతురు, పరమేశా! నీ సేవ చేయటమే గౌరవం. ప్రతిఫలంగా యేమీ తీసుకోరాదు, దుర్గ యేదైనా ప్రబులిస్తే పంపివేయచ్చు.

నయమే లాలా! గిరిక లేకపోతే నాకు రోజు గడుస్తుందా! బంగ్లా బోసిపోదూ? శివుడు గిరిజను కేకవేశాడు.

భవానీ! లాలా వచ్చాడు. యేమైనా పెట్టాలి ఉన్నదా?

దుర్గ బైటికి వచ్చింది, ఆ పిల్ల ధరించిన దుస్తులూ, ఆమె అలంకరణా చూసి లాలా కళ్ళు పెద్దవైనై, సరికొత్త దుస్తులు, సరికొత్త అలంకరణ యేమి శోభ!

లాలా! కడుపారా పెడ్తారా, అలా చూస్తావేం? అన్నది.

శివ గుఱ్ఱం తెచ్చాడు, దుర్గ స్వారీ నేర్చింది, భవుడు రోజూ దుర్గను యెత్తి గుఱ్ఱం జీనుమీద కూచోబెట్టేవాడు, షూటింగ్ నేర్పాడు, స్విమ్మింగ్ పూల్‌లో యీదటం నేర్పాడు, గౌరి బారలు వేస్తు యీదేది, బోర్లపడి బ్రెస్ట్ స్ట్రోక్ చూపేది, వెల్లికల వుండి యీదేది, ఫ్రీ స్టైల్ స్విమ్మింగ్, సింక్రొనైజ్డ్ డాన్స్ నీళ్ళలో చూపేది.

పరమేశ్వరుడు అపర్ణకు సాయం సమయంలో సంధ్యా తాండవం నేర్పాడు.

పార్వతీ! నేను చేస్తే తాండవం అంటారు, నువ్వు చేస్తే లాస్యం అంటారు, లలితంగా, అందంగా కదులుతాయి నీ అంగాలు, నువ్విలా కూచో, నేను ఆనంద తాండవం చూపుతా అని దుర్గను యెత్తుగా చెట్టుకొమ్మమీద కూచోబెట్టి తాండవమాడ సాగాడు.

"శివుడూ తాండవమూ సేయుచుండె, అవిరళముగ జగదంబ ముందటను."

శివుడు దింపటానికి వస్తే గిరిజ మెడచుట్టూ చేతులేసి చెంపమీద ముద్దులు పెట్టి, "చాలా ఆనందం కలిగింది" అన్నది.

శివుడు కాంప్ వెళ్తే గిరిజ ఆహారం తీసుకోదు, అది లాలా ద్వారా విని శివుడు తాను కాంప్ వెళ్ళేప్పుడు గిరిజను జీప్‌లో తీసికెళ్ళేవాడు.

గిరిజ యెదిగింది, సుందరిలాగా అయింది. శివుడిచ్చిన తర్ఫీదుతో గుఱ్ఱాలను దూకిస్తు పందెంలో గెలిచి సువర్ణపాత్ర తెచ్చి శివునకిచ్చింది, ఈత పందెంలో గెలిచి "మీనాక్షీదేవి" అని బిరుదు ఫలకం రజత పాత్రి తెచ్చింది.

క్రూరమృగాలను మచ్చికచేసి సింహంమీద స్వారీచేసి చూపింది, "సింహవాహిని" అని రత్నాల కిరీటం పెట్టారు బదరీవనవాసులు.

హిమాలయా కారు రాలీలో పాల్గొని గెలిచి సరికొత్త స్పోర్ట్సు కారు బహుమానంగా పొంది భవుని భవనం ముందుంచి చూపింది.

అందాల పోటీలో పాల్గొని 'జగదేక సుందరి', 'జగన్మోహిని' అనే బిరుదులు, నాగాభరణాలూ, నాగముద్రికలూ తెచ్చింది.

శివుడు బదరీవనంలో లేని సమయం చూసి ఆటవికులు దాడిచేయగా, వివిధాయుధాలు వాడి, చిన్నసైన్యం కూడగట్టి తరిమేసి 'చండిక' అనే కీర్తి పొందింది.

ఆ పరిసరాలలో గిరిజనులనందరినీ అక్షరాస్యులని చేసి, చేతిపనులూ నేర్పి, పరిశ్రమలు నెలకొల్పి, వ్యవసాయమూ, ప్రకృతి వనరులు వాడుకొనుట నేర్పి 'అంబ' అని పిలువ బడింది.

ఇంత ప్రగతి చూపినా, యింతగా కీర్తి తెచ్చుకున్నా యింతగా మెప్పించినా అంతా వ్యర్థమైనట్లే తోచింది గిరిజకు. శివుడు పెళ్ళాడుతాను అనలేదు, ప్రేమగా గౌరవంగా చూస్తాడు మర్యాదలు చెల్లిస్తాడు.

గిరిజకు విసుగెత్తింది. దిగులుపడింది. తనంతట తాను చెప్పలేదు. సూచన గూడా చేయదు.

తారక అనేవాడు యెలెక్షన్స్‌లో నెగ్గి, మెజారిటీ తెచ్చుకుని ముఖ్యమంత్రి అయిన మరునాటి నించే, మంత్రివర్గం యేర్పాటుచేసిన మరుసటిరోజునించే, యెన్నికలముందు చేసిన వాగ్దానాలన్నీ మరిచి, చెప్పిన మానిఫెస్టో మిధ్యచేసి ప్రజలను పీడించటం, ప్రణాళికలు ఆపివేయటం, ప్రాజెక్టులు నిలిపి వేయటం, ప్రజలను దోచటం సాగించాడు. అధిక పన్నులు విధించాడు. నిత్యావసర వస్తువుల ధరలు మిన్నంటినై. స్త్రీలకి రక్షణ లేకుండా పోయింది. "తారకాసుర" అని నిక్ నేమ్ తెచ్చుకున్నాడు. తారకాసురుని అండ చూసుకుని అధికారులు పదవులలో వున్నవారు విర్రవీగి దారుణాలు దౌర్జన్యం యెక్కువ చేశారు. వాని పాలన భరించలేక ప్రజలలో మంచివారు బ్రహ్మను చూడవెళ్ళారు.

"భయపడకండి, నిరాశ చేసుకోగూడదు. తారకునకు

కాలమాసన్నమైంది. అయితే పార్వతీ పరమేశ్వరులకు పుట్టిన అబ్బాయే తారకుని యెన్నికలలో ఓడించగలడు. మరెవరివల్లా గాదు.

"అదెట్లా తాతా! శివుడు ప్రొపోజ్ చేయలేదు. భవాని వెళ్ళిపోయింది. శివుడు సతీదేవిని మరువలేదు."

అందుకే మన్మధుడు వెళ్ళి శివుని మోహితుని చేయాలి. బ్రహ్మదేవుని మాటలు వింటూనే వచ్చినవారిలోంచి మన్మధుడు లేచి నిలబడి దిక్కులు చూశాడు.

తాతా! ఈశ్వరుని మీద పంచబాణాలు వేయటమే! శివుడు నన్ను షూట్ చేస్తాడక్కడికక్కడే అన్నాడు భయంగా.

ఇంద్రుడు లేచాడు. మన్మధా నీవొక్కడవే వెళ్ళటం లేదు. నీకు మలయానిలుడూ, వసంతుడు, రతీదేవీ తోడువస్తారు. మేమూ వచ్చి కూతవేటు దూరంలో దాగివుంటాము. నీకు భయంలేదు అన్నాడు.

ధాత అన్నాడు. 'మన్మధా! ఇంతమంది నీమీద ఆశలు పెంచుకుంటుంటే కాదనటం మర్యాదేనా?

వెళ్తాను ధాతా! మన్మధు డయిష్టంగానే లేచాడు.

శివుడు గిరిజలేని బంగ్లా బోసిబోగా, యేమీ తోచక, కారణం తెలుసుకోవాలని లాలాని పిలిపించాడు.

బాస్! గిరిజ మీమీద మనసు నిలుపుకున్నది.

అదెలా సాధ్యం? గిరిజ యువ్వని. నేను వయసు ముదిరిన వాడిని. అర్థంగానట్టు చూశాడు.

నిత్యమూ ఆమె ఆనందానికై ఆరాధించావు పరమేశ్వరా. ఒళ్ళో కూచోపెట్టుకుని ఆహారం తినిపించావు. ఆమె సంతోషం కోసం ఆడిపాడి, వెంట తిప్పుకుంటూ తీయగా మాట్లాడావు.

"కాని లాలా! నేను రిటైరయాక యీ వైభవముండదు. నేను అతి సామాన్యునిలాగా వుంటాను. ఊరికే భ్రమ కలిగిందేమో దుర్గకు."

"లేదు లేదు బాస్. మీరు వెళ్ళి పరీక్షించవచ్చు" లాలా నమస్కారం పారేసి వెళ్ళిపోయాడు.

శివునికి సతి గుర్తు వచ్చింది. పార్వతేం చేస్తుందో తెలియదు, చెప్పే మాట వినిపించుకుంటుందో లేదో, చివరికి హైమవతి ఆకర్షణకు లోనై బయలుదేరాడు శివుడు.

పార్వతి హిమాలయ స్త్రీలకి, సామూహిక నృత్యం, సోషల్ వర్క్ నేర్పుతూ కుటీరంలో వున్నది. బృందగానం చేస్తున్నారు, క్షీరసాగర మధనం, శివుడు నీలకంఠుడగుట పాడుతున్నారు, శివుడు పెళ్ళిళ్ళ పేరయ్య వేషం వేసుకుని వెళ్ళాడు.

రదనిక పేరయ్య రావటం చూసి గిరిజతో చెప్పింది. నేర్చుకునే స్త్రీలు వెళ్ళిపోయారు, గిరిజ వచ్చింది, పేరయ్యను కూచోమని ఆసనం చూపింది.

"యేం పనిమీద వచ్చారు, యెవరు మీరు?"

"నా పేరు ఆదిమధ్యాంత రహిత, మా యింటి పేరు స్వయంభూ, మీ అమ్మ నీకు వరుని వెతకమన్నది, నీకెలాటి వాడు కావాలి, పెళ్ళి కుమారులు కొల్లలు, తెలుపా? నలుపా?

యొరుపా? భాగ్యశాలా? నిరుపేదా? యవ్వనుడా? ముసిలోడా?
మొదటి సంబంధమా? ద్వితీయం, తృతీయం, నాల్గోదీ అయినా పర్వాలేదా?" సదా శివుడు మొహం అంగ వస్త్రంతో అద్దు కున్నాడు.

"మంచి తీర్థమన్నా యివ్వవా?" అన్నాడు.

గిరిజ చల్లని కొబ్బరి నీరందించింది, వేళ్ళు తాకినై, మొహం చిట్లించింది, తానూ దూరంగా కూచున్నది.

"మా అమ్మ యెలాటి అల్లుడు కావాలన్నదేం?"

"ఆమెకు గొప్ప భాగ్యశాలి కావాలిట, విష్ణు, కుబేర, ఇంద్ర మొదలైనవారున్నారు, నిన్ను చేసుకుంటానికి సిద్ధం".

వాళ్ళకి సతీమణులున్నారే.

నీ సంగతి చెప్పు.

నాకు తెల్లగా పొడుగ్గా వున్న దయాశాలి గావాలి.

ఫారెస్టాఫీసరేనా? వాడికెవరూ లేరు, రెక్కలే ఆధారం, మీ అమ్మ ఒప్పుకోదేమో అన్నాడు దొంగ నవ్వు.

ఆమె యెన్నినవానిని నేనూ ఒప్పుకోనేమో, డబ్బు దేమున్నదీ, లక్ష్మి చంచలమైనది.

యెటువంటి పెళ్ళి కావాలీ?

పెద్దలు తెలిసి శాస్త్రీయంగా చేయటమే మంచిది.

అంతమటుకు తెలివిగలదానివే, కాని నువ్వా ఫారెస్టాఫీ సర్ని మరిచిపోతే మంచిది, వాడిది ద్వితీయం, బాగుండదు. వాడు వయసు ముదిరినవాడు, డబ్బూ దస్కం లేవు, లంచాలు

వట్టి, టింబర్ దొంగతనంగా అమ్మి ధనం వెనక వేసుకోలేదు, యెంతసేపూ దయా, సింప్లిసిటీ, హైథికింగ్, లోలివింగ్ అని అవాకులు చవాకులూ పేల్తూ వుంటాడు, తాను సంపాదించడు సరిగదా, తన కిందివారికీ అటువంటి అవకాశమివ్వడు, పరుల సొమ్ము పరమాన్నం అనుకునేకన్న పునుక కప్పెరతో భిక్ష మెత్తటం నయం అనుకుంటాడు, అంటాడు గూడానూ.

అవన్నీ మంచిమాటలు, శివా స్త్రీలను గౌరవించి ముద్దు చేస్తాడు, డబ్బేయక పోతేనేం, స్వచ్ఛమైన ప్రేమముందు డబ్బు వెలవెల పోతుంది.

సరే నాదేం పోయింది, నువ్వా ఫారెస్టాఫీసరునే చేసుకునే ఆలోచనలో వున్నట్టున్నావు, వాని వివరాలు సేకరించాను, వాడికి స్మశానంలో కొంతభూమి వున్నమాట నిజమేగాని, ఇంకా ఆ ప్రేతభూమి మీద యిల్లు కట్టలేదు, పెద్దలను గౌరవించడు, గుడ్లు పెట్టుకు చూస్తాడు.

గిరిజ కళ్ళు పెద్దవైనై, భృకుటి ముడివడింది.

మీరు పేర్కొన్న వరులూ తక్కువేమీ గాదు, ఒకడు పతివ్రతలను పాడుచేయాలని చూస్తే గుజ్జాల నెత్తుకుపోతే మరొకడికి కుష్ఠు, ఇంకొకడతి కన్నింగ్, వాడి పెళ్ళాం చపల చిత్త, భార్యాభర్తలిద్దరిమధ్యా భేదాభిప్రాయం నిమిషంలో వస్తుంది, గురువిందగింజ తన నలుపెరగదుట అని వెళ్ళి పోబోయింది.

ఉండూ, వెళ్ళిపోకు, తీరా వాడిని స్వయంవరం గానీ, గాంధర్వం గానీ కానిచ్చి, కాలక్రమేణా వాని నిజ రూపం

అంటే ట్రూ కలర్స్‌లో చూసి, అసహ్యించుకుని డైవోర్సు కావాలంటావేమో. వాడు విడాకులిచ్చే రకం గాదు, అతిక్రూరులకీ, మూఢులకీ, ఇన్నోసెంట్సుకీ వశమై, ముందూ వెనకా ఆలోచించకుండా అడిగిన వరమల్లా యిచ్చేస్తాడు. ఒట్టి భోలానాధ్ వాడు. ఆ వరం వాడికి యెదురు తిరిగి ప్రాణాంతక మౌతుంది, మృత్యువులేదని నమ్మిస్తాడు, అలాటి భ్రమ కల్పిస్తాడు, అందుకనే మృత్యుంజయుడనే నిక్‌నేమ్ వచ్చింది. వాడికి వర్ణభేదం, కులభేదం, బీదాసాదా, భాగ్యశాలీ అనే తేడాలు లేవు. కన్నప్ప అడివిమనిషి, వానికి వశమైనాడు, గజాసురుడు కొండజాతివాడు, వాడూ వీము బుజాలు బుజాలు రాచుకుంటూ చెట్టాపట్టాలేసుకు తిరుగుతారు. అజ్ఞానం కనిపించినా, డబ్బుకోసం వెంపర్లాడుతున్నాడని తెలిసి పాదం కింద తొక్కిపెడతాడు. వేళాపాళా లేకుండా పిచ్చిడాన్సు రిటైర్ కాగానే ఆ వైభవమంతా కోల్పోయి చిప్ప చేతికొస్తుంది. బుడబుక్కలవాడల్లే, వీధీవీధీ తిరుగుతూ యేదో పాడుతూ ముష్టెత్తుకుంటాడుట, చెప్పాడు. నీ మొహాన రత్నాభరణాలూ, దాసదాసీలూ, బోనకత్తెలూ, అద్దాలమేడా, వస్తువాహనాలూ వుండవు. మీ అమ్మ మొహం చూసి నీకు ముందే చెపుతున్నా. విష్ణువుని గానీ, ఇంద్రునిగానీ, కుబేరునిగానీ చేసుకో అంటూ లేచాడు పేరయ్య.

అనుకోనిది యెదురైంది, దుర్గ జుట్టు ముడివీడింది. కళ్ళు పెద్దవై నై, బుసలు కొడుతున్నది, నుదుటి కుంకుమ చెమటకు చెరిగి కాళికలాగా అయింది.

ట్రైడెంట్ అందుకుని మీదకురికింది.

"ఆఁ!" అని నోరు తెరచి పేరయ్య త్రిశూలం లాగి మూలకి విసిరేశాడు. పార్వతి పేరయ్యమీదకురికి కలియబడింది. పీకి రక్కి ఒంటిమీదివన్నీ చింపింది. మేకప్ అంతా వూడిపోగా, వేసిన వేషం పనికిరాక చిరిగి, సన్నగా తెల్లగా పొడూగ్గా నవ్వు మొహంతో నిలబడిన ఫారెస్టాఫీసర్ కనిపించాడు.

"హైమవతీ! నన్ను పెళ్ళాడుతావా?" అన్నాడు.

"మా తండ్రి హిమవంతుడు శాస్త్రీయంగా చేస్తాడు. మా వాళ్ళందర్నీ పిలుచుకురా" అని పోబోయింది.

"ఇన్నాళ్ళూ కూడా తిరిగి, భోజనం తినిపించి సేవచేసి బంగ్లా అందంగా వుంచి, నా ఒడిలో కూచునేదానివి. అలా పరాయివాడిని చూసినట్టు భయపడి పారిపోతావేం?" అని చెయ్యిపట్టుకు లాగి గుండెలకు హత్తుకున్నాడు శివుడు, పార్వతి తలెత్తింది, శివుని తల ఆమె తలపైకి వుండి ముఖానికి ముఖం యెదురై శివుడు పార్వతి కళ్ళలోకి చూస్తున్నాడు.

ఆ సమయంలో మందమారుతం వీచింది, కోయిలలు కూకూ అని కూసినై, చిలకలు పాడినై, నెమళ్ళు ఆడినై. ఇందాక పెనగులాట వల్ల పుట్టిన చిరుచెమట ఆరిపోయింది. మలయమారుతానికి శివపార్వతుల ముంగురులు కదిలినై, గాలికి పూలు జలజలా రాలి వారిమీద పడినై.

పంచబాణుడు అయిదు అమ్ములూ సంధించి శివునిమీదికి గురిచూసి వదిలాడు. శివునికి పార్వతి కన్నులలో సతీదేవి కనిపించింది, "మళ్ళా నా కోసమే వచ్చింది" అనుకున్నాడు

శివ. ఆకుల చప్పుడు విని జింకపిల్ల గెంతింది, శంకరుడు పార్వతిని వదిలాడు, యెవరు? అని చూశాడు, మూడవ కన్ను తెరుచుకున్నది, పార్వతి పారిపోయింది.

అనవసరంగా డిస్టర్బ్ చేశావెవరోనని ఫారెస్టాఫీసరు పిస్టల్ పేల్చాడు, యెవరైనా టింబర్ లారీ నిండానింపి దొంగ తనంగా యెత్తుకుపోతున్నారేమో నని కలయచూశాడు.

మన్మధుడు కేకవేసి పడిపోయినాడు, రతి యేడుస్తు నేల కూలింది, మలయానిలుడూ వసంతుడూ శంకరుడు రావటం చూసి భయపడి పారిపోయినారు, శివుడు వెతుకుతూ స్త్రీ యేడ్పు వినబడుతున్న వేపు వెళ్ళాడు, నిలబడిపోయాడు, లారీ లేదు, టింబర్ యెవరూ యెత్తుకుపోవటం లేదు.

శంకరా! భక్తవత్సలా! నా భర్త దేవతలచే ప్రోద్బలం చేయబడి వచ్చి, దేవకార్యమని నీమీద పంచబాణాలు వేశాడు. పోయాడు, నా పేరు రతి, నేను మన్మధుని భార్యను. రతి మన్మధుడు లేకుండా వుండదు, మోహం పుట్టించేది మన్మధుడే, మోహం కలగనిదే రతి వుంటుందా, నా జీవితం వ్యర్థం, నన్ను కాల్చి చంపేయి అని శివుని పాదాలమీద తలవుంచి యేడిచింది. యువ్వని, సౌందర్య ఖని.

దేవతలంతా వచ్చి భవుని స్తుతించారు, తారకాసురుని నియంత్రుత్త్వం వర్ణించారు.

మేమే పంపాము మన్మధుని, ఈ తప్పు కాయి అని మొక్కారు, శివుడు దయతో నవ్వాడు.

రండి పోదాం, మారుని నా వైద్య ఆలయానికి తీసుకు రండి అని వెళ్ళిపోయాడు.

మన్మధునికి శస్త్రచికిత్స చేసి గుండు తీసేశాడు శివుడు, మన్మధుడు బతికాడు, రతీదేవి శివునకు మొక్కింది.

"రతీదేవీ! నేటినుండీ నీ భర్త అసంగుడు అవుతాడు. నీ ఒక్కతెకే మనిషిలాగా రూపుదాల్చి కనిపిస్తాడు. తక్కిన అన్ని ప్రాణులకూ వంటిమీద వుండి యవ్వనం రాగానే అనేక కళలతో కనబడతాడు, సౌందర్యం వెల్లడిస్తాడు, రీప్రొడక్షన్‌కి ప్రోత్సాహమిస్తాడు. యేడవకు అంతా నీ మంచికే జరిగింది" అని అందర్నీ పంపేశాడు.

శంకర్‌కి అంతా శూన్యంగా తోచింది, యెక్కడచూసినా హైమవతే, యేది చూసినా పార్వతే యేది ముట్టుకున్నా దుర్గే. యేది వినినా గిరిజ గొంతే, ఆమె వాహనం ఎప్పుడు సింహం. బంగ్లా అంతా తిరిగి దుర్గ కానరాక తివాసీమీద పడుకుంటుంది. గిరిజ తెచ్చుకున్న ప్రథమ బహుమతి స్పోర్ట్సు కార్ షెడ్‌లో వున్నది. హాలులో అద్దాల అల్మరలో పార్వతి ప్రైజులన్నీ వున్నాయి. గోద్రెజ్ బీరువాలో గిరిజ రకరకాల దుస్తులున్నాయి. కిచెన్‌లో రజత కుకర్, స్వర్ణ పాత్రలు, స్ఫటికపు గ్లాసులు, రత్నాలు తాపిన స్పోర్క్సు, స్పూన్స్, డిన్నర్ ప్లేట్స్, విలువైన కుర్చీలు, టేబిల్, పానీయమిచ్చేవీ, తీపి పెట్టి యిచ్చేవీ, స్ఫటికపు గిన్నెలు, డబ్బు పెట్టుకునే దంతపు పెట్టె, పరిమళ ద్రవ్యాలూ, తలనూనెలూ కస్తూరి నింపిన ఒరిణా, కాటుక డబ్బీ, బంగారు పాన్‌దాన్ అన్నీ తాకి చూస్తాడు శివుడు.

బ్రేక్‌ఫాస్ట్ కానిస్తుంటే పక్కనున్నట్టే తోస్తుంది, సప్పర్ సమయంలో ఒళ్ళో వున్నట్టే వుంటుంది.

ఆమె చడావులు స్లిప్పర్స్, హైహీల్స్, బూట్లు, చపల్స్ అన్నీ చమ్కీ నగిషీతో మెరుస్తూ కనిపించాయి, ఇంట్లో తిరుగుతున్నట్టే వుంటుంది, తోటలో కనిపిస్తుంది.

శంకర్ వాలుకుర్చీలో కూచుని, మైనాపాట వింటున్నాడు. మైనాకి గౌరి పాటలు నేర్పింది.

"అంగజ మదహర! తవజయ మంగళం!
సంగవిదూరా! భవభంగ! కృపాసాగరా!
మంగళరూపా! ధవళాంగ భుజంగ విభూషణ!!"

బ్రిహ్మ కొలీగ్, శంకర్ పరిస్థితి బాగాలేదని గ్రిహించాడు వాడిని పెళ్ళివేపు మళ్ళించాలని వెళ్ళాడు.

"శంకరా! నిస్సంగిలాగా వుండిపోతే లాభిస్తుందా, గిరిజనేం దలచావు? తారకుని ఆగడాలు మితిమీరినాయి, నీ సంతానమే వాని పొగరణచేది."

"గిరిజకి పెద్దలు చేసే శాస్త్రీయమైన పెళ్ళే యిష్టంట వెళ్ళిపోయింది. ఫారిస్టాఫీసరునై వుండీ, కొండరాజును దేవిరించనా? కూచో బ్రిహ్మజీ! నుంచున్నా వెందుకూ? నువూ ఆఫీసరువేగా."

బ్రిహ్మ సుఖాసీనుడైనాడు, ఒక పాజిటివ్ జవాబు తెలిసింది, శివుడు సుముఖుడైనాడు.

అలా చెప్పవేం శివా! అన్ని దిద్ది వస్తా అని లేచి వెళ్ళిపోయాడు బ్రిహ్మజీ.

హిమవంతుని చూడ వెళ్ళాడు, హిమవాన్ థాతను చాలా గౌరవించాడు, భోజనానికుండమన్నాడు.

భోజనానికేంగాని రాజా! నీకంతా తెలుసు, నువ్వు ఆచార ప్రకారం పెద్దమనుషుల్ని వెంటబెట్టుకెళ్ళి ఫారెస్టాఫీసర్ శంకర్‌తో 'మా అమ్మాయినిస్త్రాము చేసుకోండి' అనాలి. పుణ్యకాలం వెళ్ళిపోతున్నది.

నాకేం అభ్యంతరం లేదు థాతా! నా సతీమణి యేమి చేస్తుందోనని చూస్తున్నా, కూతురు గిరిజను చాలా ముద్దు చేసుకున్నది. ఒంటినిండా నవరత్నాలు నగలు పెట్టింది, పని చేయనివ్వదు.

"అదంతా నేదిద్దుతా, మేమంతా శంకరుని బంధువులమే. కుబేరుడాయన ప్రియసఖుడు, విష్ణు శంకరుని భక్తుడు, నేను శంకరుని పాదరేణువును, ఓసారి శంకర్ మాకు జనరల్ నాలెడ్జి టెస్టు పెట్టాడు, విష్ణువు యేదో ట్రిక్ చేశాడు గానీ, నావల్ల గాలేదు, శంకరుని ఆదీ అంతూ తెలుసుకోలేకపోయాను, శంకర్ దగ్గర అమూల్యమైన రుద్రాక్షలున్నాయి, ఒకటి సంపాయించేప్పటికి హతమారింది, నీకది చూపుతా!"

సరే థాతా! వెళ్ళి చెప్తా!

శంకరుని బంగ్లాలో శంకరుడు మౌనంగా కూచుని పత్రిక తిరగేస్తున్నాడు. అందాలరాశి పోటీలో గిరిజనెగ్గి 'జగన్మోహిని' అనే బిరుదూ రత్నాలు తాపిన కిరీటంతో పోటీ నెగ్గాక కనిపించిన చిత్రం.

నమస్తే! పరమేశ్వరా!

నమస్తే! రండి, అలా సోఫాలో సుఖాసీనులు కండి. వెంట వచ్చినవారూ తలో సోఫాలో ఆసీనులైనారు.

మా అమ్మాయి పార్వతిని మీకిచ్చి పెళ్ళిచేస్తాము. అన్నీ సిద్ధమైనాయి. మీరు మీ బంధుమిత్రాదులతో లగ్న వేళకి తరలి వచ్చి, మాచే సత్కరింపబడి, చందన తాంబూలాదులందు కోవాలని ప్రార్థన. ఇడుగో ఆహ్వాన పత్రిక, శుభలేఖ అందించి కూచున్నాడు.

అలాగే తరలివస్తాగానీ, మీ అమ్మాయిని సంప్రతించారా హిమవన్నగరాజుగారూ? తలవంచి నవ్వుతూ అడిగాడు.

మీదంతా చోద్యం శివా, మా అమ్మాయి యిప్పుడు 'పార్వతీ!' అని పిలిస్తే తలెత్తి చూడదు. 'శంకరీ' అనగానే తలెత్తి చూస్తుంది. 'శివే!' అని పిలవగానే చేతులోవి వదిలేసి పరుగెత్తుకొస్తుంది. దాని గదినిండా మీ చిత్రాలే, అది చిత్రించేవన్నీ శివలీలలే, గంగావతరణం, నీలకంఠవిజయం, మదన దహనం నృత్యనాటిక వేసి చూపుతుంది. నమస్తే పెళ్ళిలో కలుసుకుందాము అని తక్కినవారికి సైగచేసి లేచి వెళ్ళిపోయారు.

యెదుర్కోలు అయింది, వరపూజకు మేనకా ఆమె బందుగులూ పేరంటాళ్ళూ బయలుదేరారు. మేనక పెళ్ళివారిని ఒక్కొక్కరినే చూస్తు వస్తున్నది.

విష్ణు ధగధగా మెరిశాడు.

వీరేనా పెళ్ళికుమారులు? అన్నదాత్రింగా.

కాదు దేవీ! ఈయన విష్ణు, ఈయనకి పెళ్ళి అయింది భార్య పేరు లక్ష్మి.

ఇంద్రుడు కంటబడ్డాడు, మిలమిల తళతళ మెరిశాడు.

వీరేనా వరులు? పూజిద్దామా? అన్నది వుత్సాహంతో.

కాదు మాతా! ఈయన స్వర్గాధిపతి, ఇందు్రిడు పెళ్ళి అయింది, భార్య ఇందా్రిణి.

ధనదుని చూచింది మేనక. కళ్లు మిరుమిట్లు గొలిపాయి తనవంటి మీద నగలు చూచుకున్నది. అవన్నీ దివిటీ ముందు దీపాలల్లే వెలవెల పోయాయి.

వీరేనా? అన్నదాశగా

"కాదు తల్లీ! వీరు కుబేరులు యక్షరాజు.

తర్వాత వివరాలు వినకుండానే ముందుకెళ్ళింది తర్జనితో కొందరినడిగింది, తలవూపి చూపుతూ కొందరినడిగింది, చివరికి యేమీ అడక్కుండా మౌనంగా నడిచి వెళ్ళింది

శివుని వద్దకు రాగానే దాసి చెప్పింది

వీరే పెండ్లి కుమారులు శివశంకర్, వరపూజ చేయాలి మహారాణీ! పళ్లెం తెచ్చింది

మేనక నిట్టూర్పు ఆపగలిగింది కాని, వీడా! నాకు అల్లుడు అన్నట్టు చూసింది. పాదాలు కడిగి పూజిస్తూ, రహస్యంగా అడిగింది,

అల్లుడా; ఈ అత్తగారు నిన్నేమని పిలవాలి?

శివుడు మనోజ్ఞంగ నవ్వాడు తేట అయి వెన్నెలు విరిసే కళ్లు, దిగంబర్ అని పిలవాలి అత్తగారూ!

మీ అమ్మ నిన్నేమని పిలిచేది? బొట్టుపెట్టి అడిగింది

ఇందుశేఖర్ అని పిలిచేదత్తగారూ?

నీ ప్రాణమిత్రులేమని పిలుస్తారు? కర్పూరపుదండ మెళ్లో వేసి వస్త్రాలూ, నగలూ వుంచిన పళ్ళెం అందించి అడిగింది మేనక.

'అభవా! అని పిలుస్తారు అత్తగారూ!"

నేను నిన్ను పార్వతీపతీ! అని పిలుస్తాను అని హారతి చ్చింది. పానకం తాగించింది. మగపెళ్లి వారందరికీ పానక మిచ్చి తీపి తినమని యిచ్చారు.

పెళ్ళిలో కట్నాలు చదివించే సమయంవచ్చింది. విష్ణువు వధూవరులకు వెలలేని ఆభరణాలు, వస్త్రాలు యిచ్చాడు.

ఇంద్రుడు యిల్లు, ఆయుధాలూ, వస్తువాహనాదులిచ్చాడు

కుబేరుడు వధూవరులకు కనకాభిషేకం చేసి, తులాభారం చేసి తులలో రెండవ పళ్ళెంలోని ధనాన్ని అతిథులకు పంచాడు

సాయంత్రం మేజువాణీ జరిగింది. విష్ణువు మృదంగం వాయించాడు. బ్రహ్మ సామవేదం గానం చేశాడు. ఇంద్రుడు వేణునాదంవినిపించాడు. సరస్వతి వీణవాయించింది. కుబేరుడు చెప్పగా యక్ష కిన్నెర స్త్రీలు నాట్యమాటారు.

రాత్రికి బువ్వంబంతి చేశారు, ఆకాశమంతా చుక్కల షామియానా అయింది భూమి రుచులూరే పిండివంట, షడ్రసో పేతమైన భోజనం చేసేందుకనువుగా తిన్నెలతో అలరారింది, దేవతలంతా వడ్డన చేశారు

పార్వతిని తీసుకొని శంకర్ వెండి కొండమీదికి వెళ్లాడు, .విశ్వకర్మ దేవశిల్పి కైలాసాన్ని అందంగా చేశాడు,

పార్వతి కొంచెం అహంభై టపెట్టినా శంకరే. దాక్షాయణీ దక్షసుతా ; " అని పిలుస్తాడు.

మా నాన్న చావుదప్పి కన్నులొట్టబోయి బుద్ధితెచ్చు కున్నాడు. ఇపుడు దక్షప్రజాపతి పేరుకే ప్రజాపతిగానీ పార్ల మెంట్ యెట్లాచెపితే అట్లా చేస్తాడు. అంటుంది హైమవతి.

శివునకూ పార్వతికీ కొడుకు పుట్టాడు. శంకర్ వానిని స్కందా! అని పిలుస్తాడు. పార్వతి, కుమారస్వామీ ! అని పిలుస్తుంది. నౌకర్లూ, చప్రాసీలు. ఫతేదార్లూ, బంధువులూ, ముద్దుగా ! సుబ్రహ్మణ్యా ! అని దణ్ణం పెడతారు. సిద్ధులూ సాధ్వులూ, అయ్యప్పా ! అని పిలుస్తారు. జనముద్దు బిడ్డగా పెరిగాడు స్కందుడు.

శంకర్ కుమారునికి యెనిమిదవయేట ఒడుగుచేసాడు. తానే చదువు మొదలెట్టాడు. పదకొండోయేడు రాగానే వెండి కొండ మిలటరీస్కూల్లో చేర్చాడు. మంచిశిక్షణ అలవడు తుంది.

అప్పుడే సేనావాహినిలో చేర్చారా? అన్నదిపార్వతి.

నీ కొంగుబట్టుకు తిరగాలా? వాడితాత హిమవంతుడు నవ్వడూ! అన్నాడు శంకర్.

## తారకాసుర వధ

'సేనానీ, అని బిరుదు పొందిన స్కందుడు శివునిఆజ్ఞ పార్వతి ఆశీస్సులు పొంది, యెన్నికలకు నిలబడ్డాడు. పార్టీ

పేరు ప్రజాపార్టీ, పార్టీగుర్తు నెమలి. హైమవతి తనపెళ్లిలో తనకు కానుకగా వచ్చిన ధనమంతా కుమారస్వామి కిచ్చింది. తానే పాత్రివగాండా చేసింది. భోజనాలేర్పాటు చేసింది తన పెళ్లినాడు యిందుత్రిడు కానుకలుగా యిచ్చిన వాహనాలు వాడుకోమనిచ్చింది.

సేనానీ తనఅన్నగారు వినాయకుని పూజించి, ఆయన గౌరవార్థం విందుయిచ్చాడు. స్కందుని అన్నగారుగణేశ శాకాహారి అయిఉండిగూడా అపారమైనబలం, పరపతీ పేరూ ప్రఖ్యాతీ సంపాయించాడు. సీట్లసర్దుబాటూ, మైత్రికలిగి పత్రిజల మెప్పుపొందిన పార్టీతో పొత్తూ వంటివి చేయటంలో ప్రజ్ఞ గలవాడు.

స్కందా! తమ్ముడా! అన్ననిగౌరవించావు విందు బాగున్నది. చెరుకు బెల్లము వెలగపండ్లు పనసపండ్లు వుండ్రాళ్లు తియ్యమామిడిపండ్లు దానిమ్మ, ఖర్జూర ద్రాక్షపండ్లు అరటిపళ్లు అటుకులు, పిండివంటలు, మంచినేతితో చేసినవి అన్నీ బాగున్నాయి. నీ గెలుపు సంగతి నే చూస్తా, ఈ తిన్నవన్నీ అరిగేందుకు నేనుకాశేపు డాన్సు చేయాలి. అని పెద్దగా నవ్వాడు గణేశ్. అది ఘీంకారమల్లే వున్నది.

వెంటనే స్కందుడు అన్నను వెంట బెట్టుకెళ్ళి మంచి వేదిక చూపాడు. అన్నగారికాళ్ళకు గజ్జెలు కట్టాడు ఆర్కెస్ట్రా స్కందుని సన్న అందుకుని మొదలైంది. గజాననుడు లయబద్ధంగా మనోహరంగా, వాయిద్యాల కనుగుణంగా నాట్యమాడ సాగాడు. ముందుపాదాలు స్టెప్స్ చూపుతుంటే మరీ అందంగా వుండి యెంతసేపు చూసినా తనివితీరలేదు, యువ

కులు నిలువలేక వచ్చి ఆయన ప్రక్కన నాట్యమాడసాగారు. వారిచేతులను తొండంతో పైకెత్తి మృదువుగా పట్టుకొని వారు గిరగిరా తిరిగేందుకు ఆధారమైనాడు. యేకదంతుని ఘందిట దండలు బొజ్జపై కదలాడినే యువతులు చుట్టూ తిరిగారు.

బాల బాలికలు అరటిపళ్ళు తినిపించారు, గణాధిపతి సాదరంగా తొండంతో అందుకుతిని, దీవించాడు.

గణేశ అనుచరులును, అనుయాయులను తెచ్చి, ఓటర్లను వీపు మీదెక్కించుకొని వచ్చి నెమలి బొమ్మమీద ముద్రవేయమని చెప్పి వీపుతట్టి పంపి ఓట్లు వేయించాడు.

పొత్తు పెట్టుకున్న పార్టీలకి కలపమోసి పెట్టి, పళ్ళుకోసిచ్చరోలింగ్ స్టోన్‌లాగి, కాస్తానునుపు చేసిపెట్టి సాయపడ్డాడు గణేష్ ఓట్లు పూహకుమించే పడ్డాయి.

కుమారస్వామిది లాండ్‌స్లైడ్ విక్టరీ, ప్రజాపార్టీ అధిక మెజారిటీతో గెలిచింది. ప్రత్యర్థి తారకా చిత్తుగా ఓడిపోయినాడు, నోదిలోక్కూడా రాలేదు. యువతరం గెలిచింది. ముఖ్యమంత్రిగా స్కందుడు యెన్నుకోబడ్డాడు. స్కందుడు మంత్రివర్గం యేర్పాటు చేశాడు. పదవులిచ్చాడు. యెన్నిక చేసి పోర్టు ఫోలియోలిచ్చాడు, వారు భూసంస్కరణలు చేశారు అర్బన్ లాండ్ సీలింగ్ పెట్టారు. కోశాగారాలను జాతీయం చేశారు. రైతులకు అప్పులిచ్చి, నారుకోసమని ధాన్యమిచ్చారు. పంటలు భీమాచేయించారు. ధరలను అదుపులోకి తెచ్చారు. ప్రజల సహకారంతో అవినీతిని అరికట్టారు. ఆగడాలను ఆపారు.

తారకునికి మండిపోయింది.

వీడెవడో కుర్రవన్నాసి. వన్ను ఓడించుటే కాక ప్రతీదా నికీ అడ్డువస్తాడా? మెడిల్‌సమ్ ర్కేచర్. అనివురిమ్మాడు స్కందుని గెలుపును ఛాలెంజ్ చేశాడు.

దొంగవోట్లు కొని, నల్లధనం, నకలు నాణెలూ విరజిమ్మి ఓట్లు కొన్నాడు, బాలెట్ బాక్స్ యెత్తుకుపోయి తన అనుయా యులను దాచి, లేని ఓటర్ల పేర్లు చెప్పమని ఓట్లు వేయించాడు. నిన్న మొన్న వచ్చిన కాందిశీకులకీ, వలస వచ్చిన వారికీ, పొలిటికల్ మెసైలమ్ అడిగినవారికీ, బీడుమూలు పోరంబో కులు రాసిచ్చి, నమోదుకాని వారిచేత ఓట్లు వేయించాడు కుమా రస్వామి. ప్రభుత్వవాహనాల్లో తిరిగి కాన్వాస్ చేసుకున్నాడు స్కందుడు. వీడి కుడిభుజం దత్తా. తాగుమోతు బాగా కళ్ళు పోయించి, చదువుల్లో సీట్లు వచ్చేట్టు చేస్తానన్నాడు. ప్రత్యర్థుల బిడ్డలని భేదభావం చూపడట. యెనభై శాతం ప్రత్యర్థుల బిడ్డ లకి వచ్చేట్లు చేస్తానన్నాడు. అహార పదార్థాల నిత్యావసర వస్తు వుల ధరలు అరికడతానన్నాడు. తన వాగ్దానాలలో ఒక్కటీ అమలు జరపలేదు ఆ గెలుపు ప్రజాస్వామ్య సూత్రాలమీద వచ్చిందా? ప్రజలను వంచిస్తే వచ్చిందా? అనిబంకెలువేశాడు

ప్రజాపార్టీవారు మండల యెన్నికలలోనూ మెజారిటీ తెచ్చుకుని పదవులలోకీ అధికారంలోకీ వెళ్ళారు.

తారకుని నిండ కొట్టివేయబడింది, ఋజువు కాలేదు, తారకా తన పార్టీవారిని ప్రోత్సహించి అల్లర్లకూ, దురంతాలకూ, దౌర్జన్యాలకూ, దారుణ హింసాకాండకీ ప్రోత్సాహమిచ్చాడు.

తారకుని అనుయాయులు నాటుబాంబు విసిరి ప్రజాపార్టీ సభ్యులనూ, గెలిచినవారినీ చంపారు. గాజుబుడ్డీలలో రసాయ నాలు నింపి మూసేసి విసిరారు. చర్మం కాలి వికృతంగా రూపు వచ్చింది వారికి.

ప్రజాపార్టీ సభ్యులేమీ తక్కువ తినలేదు. హషిష్ హిరో యిన్, గంజా, నల్లమందు సరఫరా చేసేవారిని పట్టి న్యాయ స్థానానికి తెచ్చారు.

హుజూర్! వీరు టెర్రరిజం నేర్పుతున్న కేంద్రాలకి అధి కారులు. మతిభ్రమణం కల్గినవారిని పట్టి, గొప్ప వ్యక్తులను హత్యచేసి పట్టుబడకుండా వుండగలందులకు, ఆత్మహత్యకు పాల్పడమని తర్ఫీదిస్తున్నారు. మత్తు పండించేందుకు భూమిని ఉచితంగా యిస్తున్నారు. ఇతర మండలాలకి స్మగుల్ చేసేం దుకు రాచబాటలు నిరపాయకరం చేస్తున్నాడు తారక.

విచారణ జరపమని ఆజ్ఞలు వచ్చాయి.

తారక స్కందా ముఖాముఖీ తారసిల్లారు.

"నువా? స్కంద! పదహారేళ్ళ బాలా కుమారిలాగా వున్నావు, నువా ముఖ్యమంత్రివి? నీ మంత్రులూ నీవలెనే బాలికలలాగా వుంటారా స్కందా? నేను నిన్ను సెంట్రల్ ప్రభుత్వంలోకి పంపుతా. మంచి పోర్టు ఫోలియో వచ్చేట్టు చూస్తా. వై దొలగిపో కుమారా! ఇక్కడ నీ ప్రభుత్వం సాగదు. నేను అరాచకం లేవదీసి నీవు అసమర్థుడవని చూపి అవిశ్వాస తీర్మానం పెట్టిస్తా, నీ మీద నిందలెక్కుతాయి, దత్తాత్రేయా

సారాదుకాణాలు నడుపుతున్నాడు, లైసెన్సెస్ యిష్టమొచ్చి నట్టు యిస్తున్నాడంటే చేయి తడి అవుతున్నదని అర్థం. సుబ్రి హ్మణ్యా! యెందుకొచ్చిన కష్టాలు?" అని వికటంగా నవ్వాడు.

స్కందుడు నిశ్చలంగా చూశాడు.

తారకా! నీకు పౌరుషమున్నంటే ద్వంద యుద్ధానికి రా, అరాచకం లేవదీయటం అనవసరం, మనిద్దరమే తేల్చు కుందాము అన్నాడు.

నీవా? నాతో యుద్ధం చేసేదీ? స్కందా! నేను షార్పు షూటర్ని, ఒక్క గుండుకే నువ్వు పైసలా, పెళ్ళిడొచ్చి మిస మిసలాడుతున్నావు మృత్యువుని వరిస్తావా? మళ్ళీ పెద్దగా నవ్వాడు.

"ఫర్వాలేదు తారకా! సాక్షులను తెచ్చుకో."

నీకాయుర్దాయం ముగిసిందేమో, నేనేం చేయనూ.

తారకా వెళ్ళి యిద్దరు సాక్షులను తెచ్చుకున్నాడు. స్థల నిర్ణయం జరిగింగి, హిమవత్ పర్వత సానువులమీద ద్వంద యుద్ధం జరుగుతుంది.

స్కందుడు, దత్‌నీ, గజాననునీ పెద్దలుగా తెచ్చు కున్నాడు.

దూరం కొలిచారు, తలవూపి అనుమతించారు.

తారకా నవ్వుతూ అడిగాడు. స్టీలు కవచం వేసు కొచ్చావా స్కందా! గుడ్‌బై చెప్పి వచ్చావా? మళ్ళీ చూడ వేమో.

కవచమెందుకు తారకా! నా తల్లిదండ్రుల ఆశీర్వచనమే, అన్న వినాయక్ ఫ్రెండ్ దత్తా వారి అండదండా అభిమానమే కవచం. నాకు చొక్కాతో గూడా అవసరం లేదు, తాత్సారం చేస్తున్నావేం?

మొదట నువు పేల్చాలి, బాలుడవు.

స్కందుడు పిస్టల్ పేల్చాడు, తారకుని కిరీటం వూడి కిందబడి దొర్లిపోయింది, తారకా పేల్చాడు, కుమారస్వామి చెట్టువక్కకి వెళ్ళాడు, అశ్వద్ధవృక్షం గుండును కిందబడే సింది. కుమారుడు మళ్ళా పేల్చాడు. తారకుని చేయి నిరుప యోగమైంది. పిస్టల్ కిందబడింది, రెండవచేతితో పిస్టల్ పట్టు కుని ట్రిగ్గర్ లాగాడు తారక. కుమారుడు పైకెగిరి దూకాడు, కుమారుడు పేలిస్తే తారకుని యడమచేయి గూడా కదిలింది. రెండుసార్లు పేలుడు వినబడింది.

తారకా అరుస్తు వెల్లికిలా నేలమీద పడిపోయాడు, గుండు గుండెల్లోంచి దూసుకుపోయింది.

అంతా చుట్టూ చేరారు, తారకాసురుడు చేతులెత్తి స్కందు నికి నమస్కారం చేయాలని చూచాడు గాని చేతులెత్తలేక పోయాడు.

కుమారస్వామీ! నీవు విజేతవు, మా పార్టీవారంతా నీకు దాసులు, ఆయుధాలు కిందవుంచి, చేతులెత్తి లోబడమని, దైవభక్తి కలిగివుండమని చెప్పాను. సెలవు స్కందా! అని కళ్ళు మూశాడు తారకా.

[ ౦ ]